మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శ్రీజ

టెన్త్ ఫలితాల్లో జిల్లాను మొదటి స్థానంలో ఉంచాలి

ములుగురూరల్, జనవరి 27 : పదో తరగతి ఫలితాల్లో ములుగు జిల్లాను రాష్ట్రంలో మొదటి స్థానంలో ఉంచేందుకు ప్రతి ఉపాధ్యాయుడు కృషి చేయాలని అదనపు కలెక్టర్ డాక్టర్ పీ శ్రీజ అన్నారు. శనివారం డీఈవో కార్యాలయంలో సమావేశం నిర్వహించారు. పాఠశాలల వారీగా విద్యార్థులకు అందిస్తున్న విద్యపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రత్యేక శిక్షణ ఇవ్వాలన్నారు. చదువులో వెనుకబడిన వారిపై ప్రత్యేక శ్రద్ధ చూపి ఉత్తీర్ణులయ్యేలా సంసిద్ధులను చేయాలని తెలిపారు. విద్యార్థుల హాజరు శాతం పెంచేందుకు వారి ఇళ్లకు వెళ్లి విద్యార్థులు, తల్లిదండ్రులకు కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ఉపాధ్యాయుల కొరత ఉంటే సంబంధిత ఎంఈవోలు అందుబాటులో ఉన్న పాఠశాల నుంచి తాత్కాలికంగా ఉపాధ్యాయులను సర్దుబాటు చేయాలని ఆదేశించారు. రోజూ ఏదో ఒక పాఠశాలను సందర్శిస్తానని తెలిపారు. అనంతరం ఆమె గెజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం డైరీలను ఆవిష్కరించారు. ఈ సమావేశంలో డీసీఈబీ కార్యదర్శి విజయమ్మ, కో ఆర్డినేటర్లు బద్దం సుదర్శన్‌రెడ్డి, అర్షం రాజు, రమాదేవి, సాంబయ్య, జిల్లా సైన్స్ అధికారి జయదేవ్, మండల విద్యా శాఖ అధికారులు శ్రీనివాస్, దివాకర్, సురేందర్, వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

అన్నింటికంటే విలువైనది సమయం

మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి జయరాం రెడ్డి

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : మానవ జీవితంలో అన్నింటికంటే విలువైనది సమయమని జిల్లా సీనియర్ సివిల్ జడ్జి, డీఎల్ఎస్ఏ సెక్రటరీ కే జయరాంరెడ్డి అన్నారు. శనివారం భూపాలపల్లి మైనారిటీ గురుకుల పాఠశాలలో ప్రిన్సిపాల్ రజిత అధ్యక్షతన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని జీవితంలో ఉన్నత స్థానానికి చేరుకోవాలన్నారు. చిన్నతనంలో వాహనాలు నడిపి ప్రమాదాలకు గురి కావద్దని, బాల్య వివాహాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎవరికి ఆపద వచ్చినా న్యాయ సేవాధికార సంస్థ అండగా ఉంటుందని, నేరుగా సంప్రదించవచ్చని ఆయన తెలిపారు. కార్యక్రమంలో అధ్యాపకుడు శోభన్‌బాబు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

తరలివచ్చిన లక్ష్మీదేవరలు

గొంతెమ్మ గుట్టపై రెండో రోజూ మహాజాతర

కాటారం, జనవరి 27 : మండలంలోని ప్రతాపగిరి గ్రామ సమీపంలోని గొంతెమ్మ గుట్టపై నిర్వహిస్తున్న లక్ష్మీదేవర మహాజాతర శనివారం రెండోరోజూ కొనసాగింది. కాగా, భూపాలపల్లి, ములుగు, పెద్దపల్లి, మంచిర్యాల జిల్లాల నుంచి వచ్చిన లక్ష్మీదేవరలను జాతర కమిటీ సభ్యులు, నాయకపోడు కులస్తులు, పలువురు నాయకులు మండల కేంద్రంలో ఊరేగించారు. లక్ష్మీదేవరలకు ఎంపీపీ పంతకాని సమ్మయ్య, ఎంపీటీసీలు రవీందర్‌రావు, మహేశ్వరి, విజయారెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మి, రాజమౌలి, అశోక్, నరేశ్, పలువురు నాయకులు స్వాగతం పలికి ఊరేగింపులో పాల్గొన్నారు. డప్పు చప్పుళ్లు, శివసత్తుల పూనకాల మధ్య గొంతెమ్మ గుట్టకు తీసుకెళ్లారు. గుట్టపైన ఉన్న గొంతెమ్మ విగ్రహం, శ్రీకృష్ణుడి పాదాలు, నందీశ్వరుడికి త్రివేణిసంగమ జలాలతో అభిషేకం చేశారు. పాండవభేరి వద్ద ధ్వజ స్తంభాన్ని ప్రతిష్ఠించి ఆంజనేయుడి జెండా ఎగురవేశారు. జాతర నిర్వాహకులు మేకల సంతోష్, గుంటి రాజేందర్, మేకల పోచం, పోలం సంతోష్, కిష్టయ్య, చిన్న కిష్టయ్య, మధునయ్య, సమ్మయ్య, సురేందర్, గుంటి అశోక్, మల్లేశ్, ప్రతాప్, సమ్మయ్య, సంతోష్, తిరుపతిరావు, పలు పార్టీల నాయకులు పాల్గొన్నారు.

గద్దెల వద్ద లైటింగ్ ఏర్పాటు చేయాలి

- జాతర పనులు త్వరగా పూర్తి చేయాలి
- ఐటీడీఏ పీవో అంకిత్

ఏటూరునాగారం, జనవరి 27 : మేడారానికి భక్తులు ఎక్కువ సంఖ్యలో తరలివస్తున్నందున గద్దెల వద్ద వెంటనే లైటింగ్ ఏర్పాట్లు చేయాలని, పెయింటింగ్ పనుల్లో వేగం పెంచాలని ఈవో రాజేందర్‌ను ఐటీడీఏ పీవో అంకిత్ ఆదేశించారు. జాతర పనులపై సంబంధిత శాఖ అధికారులతో శనివారం ఆయన టెలీ కాన్ఫరెన్స్ నిర్వహించారు. పనులకు సంబంధించి టెండర్లు తెరిచి త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. అంతర్గత రోడ్లు, పార్కింగ్ స్థలాల్లో లైటింగ్‌పై సమీక్షించారు. పూజారి షెడ్లు, ఊరట్టం, మేడారంలోని ఆశ్రమ పాఠశాలల్లో మరమ్మతులపై ఆరా తీశారు. ఇంగ్లిష్ మీడియం పాఠశాల నుంచి మ్యూజియం వరకు పనులు నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని సూచించారు. ఫిబ్రవరి 5లోగా ప్రత్యేక మరమ్మతులు పూర్తి చేయాలని, మోడల్ పార్కింగ్ స్థలాల కోసం పోలీస్ అధికారులతో సమన్వయం చేసుకోవాలని పంచాయతీరాజ్ ఈఈ అజయ్‌కుమార్‌ను ఆదేశించారు. మ్యూజియం పెయింటింగ్ పనులు, సులభ్ కాంప్లెక్స్ నిర్వహణ, పొనుగొండ్ల, గుంజేడు దేవాలయాల్లో పెయింటింగ్ పనులు ఏ మేరకు పూర్తి చేశారో తెలుసుకున్నారు. సివిల్ పనులు, ఎర్ల బండి బాటల పనులు ఈ నెలాఖరులోగా పూర్తి చేయాలని గిరిజన సంక్షేమశాఖ ఈఈ హేమలతను ఆదేశించారు. సులభ్ కాంప్లెక్స్‌లు, దుస్తులు మార్చుకునే గదులను స్వాధీనం చేసుకుని వాటి వినియోగం సక్రమంగా ఉండేలా చర్యలు తీసుకోవాలన్నారు. ట్రాఫిక్ సమస్య తలెత్తకుండా రోడ్డుకు ఇరువైపులా ఉన్న దుకాణాలు తొలగించేందుకు రెవెన్యూ, పోలీసుల సహాయం తీసుకోవాలని డీపీవో వెంకయ్యకు సూచించారు. తాత్కాలిక మరుగుదొడ్ల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని, తాగునీటిని ల్యాబ్‌లకు పంపించి పరీక్షలు నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. బ్యాటరీ ఆఫ్ ట్యూప్స్ ఏర్పాటు చేయాలని డ్రెస్ చేంజింగ్ కాంపార్టుమెంట్ల నిర్మాణం పనులు వేగవంతం చేసి గడువులోగా పూర్తి చేయాలని నీటిపారుదల శాఖ ఈఈ నారాయణను ఆదేశించారు. అవసరమైన చోట డీటీఆర్‌లు ఏర్పాటు చేయాలని గట్టమ్మ, తాడ్వాయి, చిన్నబోయినపల్లిలో బ్యాలెన్స్ పనులు పూర్తి చేయాలని ఎన్‌పీడీసీఎల్

సులభ్‌కాంప్లెక్స్ పనులను పరిశీలిస్తున్న పీవో అంకిత్

నాగేశ్వర్‌రావును ఆదేశించారు. సమావేశంలో ఏపీవో వసంతరావు, ఎస్‌వో రాజ్‌కుమార్, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

పనుల్లో వేగం పెంచాలి

తాడ్వాయి : తాడ్వాయి, మేడారం గ్రామాల్లో జరుగుతున్న టైబల్ వెల్ఫేర్ ఇంజినీరింగ్ పనులను వేగవంతం చేసి పూర్తి చేయాలని ఐటీడీఏ పీవో అంకిత్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన మేడారం, తాడ్వాయి గ్రామాల్లో చేపడుతున్న పనులను పరిశీలించారు. ముందుగా మేడారం ఐటీడీఏ అతిథి గృహంలో చేపడుతున్న మరమ్మతులను పరిశీలించి రెండు రోజుల్లో పూర్తి చేయాలని డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్, టెక్నికల్ అసిస్టెంట్లను ఆదేశించారు. జంపన్నవాగు వద్ద దుస్తులు మార్చుకునే శాశ్వత గదులను పరిశీలించి, నిర్వహణను జీపీకి అప్పగించాలని ఇంజినీర్లకు సూచించారు. గిరిజన మ్యూజియం భవన పెయింటింగ్ పనిని పరిశీలించి ఆదివాసీ సంస్కృతిలో పెయింటింగ్ ఉండాలని, మ్యూజియం కాంపౌండ్ వాల్ పనులను వారంలో పూర్తి చేయాలని చిత్రకారులకు సూచించారు. ఆర్టీసీ బస్టాండ్‌లోని సులభ్ కాంప్లెక్స్‌లను పరిశీలించి నిర్వహణ బాధ్యతను గ్రామ పంచాయతీకి అప్పగించాలన్నారు. తాడ్వాయిలోని టాయిలెట్ బ్లాక్‌లు, కిచెన్ షెడ్, కాంపౌండ్ వాల్ నిర్మాణ స్థితిని పరిశీలించి పనులను నేటి లోగా పూర్తి చేయాలని ఆదేశించారు. ప్రధాన రహదారి నుంచి కిచెన్ , డైనింగ్ హాల్‌కు మట్టి రోడ్డును ఏర్పాటు చేయాలని అసిస్టెంట్ ఇంజినీర్‌కు సూచించారు. పీవో వెంట ఏపీవో వంతసరావు, స్టాటిస్టికల్ ఆఫీసర్ ఎం రాజ్‌కుమార్, డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చందర్, అసిస్టెంట్ ఇంజినీర్ దేవిశ్రీ, టెక్నికల్ అసిస్టెంట్ శ్రీరాములు ఉన్నారు.

వన దేవతలకు విరాళం

దేవాదాయశాఖ సిబ్బందికి విరాళ చెక్కును అందజేస్తున్న చంద్రారెడ్డి

తాడ్వాయి, జనవరి 27 : వన దేవతలు మేడారం సమ్మక్క, సారలమ్మల జాతర ప్రాంతం అభివృద్ధి కోసం ఓ భక్తుడు రూ. 1,00,800 విరాళం అందజేశారు. హైదరాబాద్‌కు చెందిన రాడికో లిక్కర్ కంపెనీ డిస్ట్రిబ్యూటర్ ఈ చంద్రారెడ్డి శనివారం అమ్మవార్లను దర్శించుకున్నారు. ఈ సందర్భంగా అభివృద్ధి పనుల కోసం సంబంధిత చెక్కును దేవాదాయ శాఖ సిబ్బంది జగదీశ్వర్, మధుకర్‌కు అందజేశారు.

ఆగ్రోస్ సేవా కేంద్రం తనిఖీ

ఏటూరునాగారం, జనవరి 27 : మండల కేంద్రంలోని ఆగ్రోస్ సేవా కేంద్రాన్ని శనివారం తహసీల్దార్ ఖాజామొయినుద్దీన్, మండల వ్యవసాయ అధికారి వేణుగోపాల్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న స్టాక్‌ను పరిశీలించారు. రికార్డులను తనిఖీ చేసి ఉన్న స్టాకుతో సరిగా ఉన్నాయో లేదో పరిక్షించారు. కల్తీ ఎరువులు, పురుగు మందుల విక్రయించొద్దని, రికార్డుల నిర్వహణ సరిగా ఉండాలని నిర్వాహకులను ఆదేశించారు.

వాహనదారుల ఇబ్బందులు

ఏటూరునాగారం, జనవరి 27 : పోలీస్ స్టేషన్ ఎదుట ఉన్న జాతీయ రహదారిని పోలీసులు బ్లాక్ చేయడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులకు పడుతున్నారని వెంటనే కలెక్టర్, ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలని తుడుందెబ్బ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంటఖ ఎట్టి ప్రకాశ్ ఒక ప్రకటనలో కోరారు.

ఐటీడీఏ పీవో క్యాంపు కార్యాలయం చుట్టూ ఉన్న రోడ్డు వెంట ఉన్న మూడు మూల మలుపుల వద్ద భారీ వాహనాలు ఇరుక్కుపోయి ఇతర వాహనా లు వెళ్లే దారి ఉండడం లేదన్నారు. వెంటనే అడ్డుకర్రలు తొలగించి రాకపోకలకు ఇబ్బంది కలగకుండా చూడాలని ఆయన కోరారు.

బహుమతులు అందజేత

కాళేశ్వరం, జనవరి 27 : గణతంత్ర దినోత్సవం సందర్భంగా మండలంలోని కాళేశ్వరం జిల్లా పరిషత్ పాఠశాలలో నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు ఎంపీటీసీ రేవెల్లి మమతా నాగరాజు శనివారం బహుమతులు అందజేశారు. పాఠశాల మాజీ వైస్ చైర్మన్ బందెల రాజేశ్వరి జ్ఞాపకార్థం కుమారుడు బందెల బన్నీ సుమారు 200 బహుమతులు అందజేశారు.

వైద్యాధికారులు అప్రమత్తంగా ఉండాలి

ములుగు డీఎంహెచ్‌వో అప్పయ్య

మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో అప్పయ్య

ములుగురూరల్, జనవరి 27 : జిల్లాలో విధులు నిర్వర్తిస్తున్న వైద్యాధికారులు అప్రమత్తంగా ఉంటూ వైద్య సేవలందించాలని డీఎంహెచ్‌వో అల్లెం అప్పయ్య అన్నారు. శనివారం తన కార్యాలయ సమావేశ మందిరంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారులు, సిబ్బందితో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ఆరోగ్య కార్యక్రమం, లక్ష్యాలను చేరుకునేందుకు కృషి చేయాలని, అలసత్వం వహించే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ నెల 30న గాంధీ వర్ధంతి సందర్భంగా స్పర్శ లెప్రసి కార్యక్రమం, ఫిబ్రవరి 12న జాతీయ నులిపురుగుల నివారణ కార్యక్రమం ఉందని, వీటిని విజయవంతం చేయాలని ఆదేశించారు. ఎన్‌హెఎం కార్యక్రమం కింద పల్లె దవాఖానాలన్నింటికి కేంద్ర ప్రభుత్వం ఆమోదం తెలిపిన బ్రాండింగ్ లోగోలు ఉండేలా చూడాలన్నారు. మేడారం జాతరలో నిర్ణయించిన ప్రదేశాల్లో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి భక్తులకు వైద్య సేవలను అందించాలని అన్నారు. గుండెపోటుకు గురయ్యే వారికి అత్యవసర సమయంలో చేసే సీపీఆర్ విధానాన్ని అనుసరించాలని సూచించారు. ఐదేండ్ల పిల్లలందరికీ మార్చి 3న పోలియో చుక్కలు వేసే కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. శివు మరణాలు జరిగితే వైద్యాధికారులు అందుకు కారణాలు, పూర్తి వివరాలను సీడీఆర్ పోర్టల్లో పొందుపర్చాలని సూచించారు. ఈ సమావేశంలో డిప్యూటీ డీఎంహెచ్‌వో డాక్టర్ విపిన్, జిల్లా టీబీ, ఎయిడ్స్ నియంత్రణ అధికారి డాక్టర్ పోరిక రవీందర్‌నాయక్, ప్రోగ్రాం ఆఫీసర్లు పవన్, శ్రీకాంత్, వినయ్, నమ్రత, ఇతర వైద్యాధికారులు, సిబ్బంది, డెమో తిరుపతయ్య, డీపీఎంవో సాంబయ్య పాల్గొన్నారు.

మేడారం జాతర పాట సీడీ ఆవిష్కరణ

సీడీని ఆవిష్కరిస్తున్న బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు లక్ష్మీనర్సింహారావు

ఏటూరునాగారం, జనవరి 27 : మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరపై రాసిన పాట సీడీని బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనర్సింహారావు శనివారం విడుదల చేశారు. రచయిత, గాయకురాలైన మద్దెల సమ్మక్క స్వయంగా మేడారం సమ్మక్క-సారలమ్మ జాతరపై పాట పాడారు. దీనికి సంబంధించిన సీడీని లక్ష్మీ నర్సింహారావు ఇంటి వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆవిష్కరించారు. మంగపేట మండలం నిమ్మగూడెం గ్రామానికి చెందిన మద్దెల సమ్మక్కను ప్రోత్సహించడంతో పాటు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా లక్ష్మీనర్సింహారావు మాట్లాడుతూ ఈ పాటతో సమ్మక్క మరింత ప్రాచుర్యం పొందాలని, మంచి గాయకురాలిగా పేరు రావాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో ఎంపీపీ అంతటి విజయ, బీఆర్ఎస్ నాయకులు కాకులమర్రి ప్రదీప్‌రావు, తాటి కృష్ణ పాల్గొన్నారు.

జిల్లా స్థాయి చెకుముకి పోటీలకు విద్యార్థులు

కాటారం : విద్యార్థులను అభినందిస్తున్న ఉపాధ్యాయులు

గణపురం/కాటారం/మల్హర్/కాళేశ్వరం, జనవరి 27 : జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో శనివారం మండల స్థాయి సైన్స్ టాలెంట్ టెస్ట్ నిర్వహించగా పలు పాఠశాలల విద్యార్థులు ప్రతిభ కనబర్చి ఫిబ్రవరి 3న జరిగే జిల్లా స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. గణపురంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో జరిగిన పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ఎంఈవో రఘుపతి బహుమతులు, సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. కార్యక్రమంలో శివకుమార్, దేసు సతీశ్‌కుమార్, భరత్‌కుమార్, కుమారస్వామి, రాంబాబు, రమేశ్ తదితరులు పాల్గొన్నారు. కాటారం మండలంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో దామెర కుంట టీఎస్‌డబ్ల్యూఆర్ఎస్, చింతకాని జడ్పీహెచ్ఎస్, కాటారం టీటీడబ్ల్యూఆర్ఎస్ బాలికల పాఠశాల, ప్రైవేట్ విభాగంలో ఆదర్శ హైస్కూల్, కేంబ్రిడ్జి హైస్కూల్, వివేకానంద హైస్కూల్ వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానంలో నిలిచాయి. కార్యక్రమంలో ఉమారాణి, సమ్మయ్య, రాజబాబు, శ్రీనివాస్, సుధాకర్, కుమారస్వామి, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు. అలాగే మల్హర్ మండలంలోని తాడిచర్ల జడ్పీ ఉన్నత పాఠశాలలో పోటీలు జరుగగా, ఇంగ్లిషు మీడియం విభాగంలో తాడిచెర్ల ఉన్నత పాఠశాల విద్యార్థులు మీనం నవ్య, పోలోజు వైష్ణవి, కొడిమ్యాల లాస్య, అలాగే తెలుగు మీడియంలో కస్తూర్బా పాఠశాలకు చెందిన ఎం హారిక, జే శ్రీనిధి, ఎన్ సుస్మిత వరుసగా ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలు సాధించారు. కార్యక్రమంలో కుర్ర శ్రీనివాస్ మల్క భాస్కర్, రాజేంద్ర ప్రసాద్, కుమారస్వామి, ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు. కాళేశ్వరంలోని జడ్పీ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన పోటీల్లో ప్రభుత్వ పాఠశాలల విభాగంలో అంబట్‌పల్లి జడ్పీహెచ్ఎస్, మహదేవపూర్ పాఠశాల, ప్రైవేట్ విభాగంలో గ్రీన్ ఉడ్, గుడ్ మార్నింగ్ పాఠశాలలు వరుసగా ప్రథమ, ద్వితీయ స్థానాల్లో నిలిచాయి. విజేతలకు స్కూల్ కాంప్లెక్స్ హెచ్ఎం బుచ్చిరెడ్డి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ప్రభాకర్ రెడ్డి, శ్రీనివాస్, రాజిరెడ్డి, అశోక్, తిరుపతి, మధు, రాజయ్య, దేవేందర్, రాజు నాయక్, ప్రవీణ్, అనిల్‌కుమార్, సారంగపాణి, భజన్ నాయక్, పద్మ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మృతుడి కుటుంబానికి పరామర్శ

టేకుమట్ల, జనవరి 27 : టేకుమట్ల పంచాయతీ కార్యదర్శి అడగాని సాంబశివుడు తండ్రి కిషన్‌రావు ఇటీవల మృతి చెందారు. కాగా, శనివారం వారి స్వగ్రామం రామకృష్ణాపూర్(వీ) గ్రామంలో జడ్పీటీసీ పులి తిరుపతిరెడ్డి, చిట్యాల వ్యవసాయ కమిటీ చైర్మన్ కొడారి రమేశ్‌యాదవ్, సర్పంచ్ అడగాని లతారామారావు, శోభారాణీ మహిపాల్‌రెడ్డి, చిట్యాల ఎంపీటీసీ కట్కూరి పద్మానరేందర్ తదితరులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.

ఎంపీటీసీ కుటుంబానికి..

రేగొండ : గోరికొత్తపల్లి మండలం చిన్నకోడెపాక ఎంపీటీసీ జూపాక రమేశ్ తల్లి ఇటీవల మృతి చెందగా శనివారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు.

అగ్ని ప్రమాదాలపై అవగాహన

ములుగురూరల్, జనవరి27 : ములుగు జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థులకు అగ్ని ప్రమాదాల నివారణపై ఆ శాఖ అధికారులు శనివారం అవగాహన కల్పించారు. నో బ్యాగ్ డేలో భాగంగా విద్యార్థులకు సాధారణంగా జరిగే అగ్ని ప్రమాదాలపై అవగాహన కల్పించారు. ప్రమాదం జరిగిన సమయంలో జాగ్రత్త చర్యలను పరికరాల ద్వారా వివరించారు.

అవగాహన ర్యాలీ కార్యక్రమంలో మాట్లాడుతున్న భూపాలపల్లి డీఎస్పీ ఏ.రాములు

ట్రాఫిక్ నిబంధనలు పాటించాలి : డీఎస్పీ రాములు

భూపాలపల్లి రూరల్, జనవరి 27 : ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలను తప్పకుండా పాటించాలని భూపాలపల్లి డీఎస్పీ ఏ రాములు అన్నారు. ఎస్పీ కిరణ్ ఖరే ఆదేశాల మేరకు శనివారం రోడ్డు ప్రమాదాల నివారణపై ఎస్సై శ్రవణ్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన డీఎస్పీ మాట్లాడుతూ నిబంధలనకు విరుద్ధంగా ఆటోలను నడిపి ప్రాణాల మీదకు తెచ్చుకోవద్దన్నారు. లైసెన్స్‌లు తీసుకోవాలని, ఆటో రిజిస్ట్రేషన్ నంబర్ కనబడేలా ఉండాలని, మద్యం తాగి వాహనాలను నడుపొద్దని సూచించారు. అనంతరం అంబేద్కర్ సెంటర్ నుంచి జయశంకర్ విగ్రహం వరకు ఆటోలతో ర్యాలీ నిర్వహించారు. భూపాలపల్లి ట్రాఫిక్ ఎస్సై శ్రీనివాస్, పోలీస్ సిబ్బంది, యూనియన్ నేతలు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాలను తనిఖీ చేసిన తహసీల్దార్

రేగొండ, జనవరి 27 : అంగన్‌వాడీ కేంద్రాలను శనివారం తహసీల్దార్ సత్యనారాయణస్వామి తనిఖీ చేశారు. చిన్నారులు, గర్భిణులు, బాలింతలు, కిషోర బాలికలకు అందుతున్న పౌష్టికాహారం వివరాలతో పాటు సౌకర్యాలను అడిగి తెలుసుకున్నారు.

అంగన్‌వాడీకి ఆటవస్తువులు అందజేత

చిట్యాల, జనవరి 27 : భూపాలపల్లి కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-1లో 15 రకాల ఆటవస్తువులతోపాటు ఎల్ఈడీ టీవీ శనివారం ఎంపీడీవో రామయ్య అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పిల్లల్లో సృజనాత్మకతను పెంపొందించడానికి ఇవి దోహదపడతాయన్నారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్ జయప్రద, అంగన్‌వాడీ టీచర్ చింతల సంధ్యారాణి, పంచాయతీ కార్యదర్శి రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

సామూహిక సీమంతాలు

మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రం-4లో శనివారం సామూహిక సీమంతాలు, అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీడీపీవో అవంతి హాజరై గర్భిణులకు పండ్లు, పూలు అందజేసి ఆశీర్వదించారు. చిన్నారులకు అక్షరాలు దిద్దించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జయప్రద, ఎంపీటీసీ దబ్బెట అనిల్, స్కూల్ హెచ్ఎం రఘుపతి, అంగన్‌వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి, జ్యోతి పాల్గొన్నారు.

పల్లె దవాఖానను తనిఖీ చేసిన ప్రత్యేకాధికారి

మల్హర్, జనవరి 27 : మండలంలోని అన్సాన్‌పల్లిలోని పల్లె దవాఖానను శనివారం మండల ప్రత్యేకాధికారి ఆవినాశ్ తనిఖీ చేశారు. కలెక్టర్ భవేశ్ మిశ్రా ఆదేశాల మేరకు దవాఖానలోని పలు రికార్డులను పరిశీలించడంతోపాటు మాలిక వసతులపై ఆరా తీశారు. ఆయన వెంట వైద్య సిబ్బంది ఉన్నారు.

పులిదాడిలో చనిపోయిన ఆవుదూడకు పరిహారం

మంగపేట, జనవరి 27 : మండలంలోని కొత్తూరు మొట్లగూడెం అటవీ ప్రాంతంలో రెండేళ్ల క్రితం మేతకు వెళ్లి పులిదాడిలో చనిపోయిన ఆవుదూడ యజమాని బంగారి నగేశ్‌కు అటవీ శాఖ నుంచి రూ. 20 వేల పరిహారం అందజేసినట్లు మంగపేట అటవీ రేంజ్ అధికారి షకీల్‌పాషా శనివారం తెలిపారు. నగదును నగేశ్ బ్యాంకు ఖాతాలో జమచేసినట్లు ఆయన వివరించారు.

రామప్పకు పోటెత్తిన పర్యాటకులు

వెంకటాపూర్, జనవరి 27 : మండలంలోని రామప్ప దేవాలయానికి శనివారం పర్యాటకులు, విద్యార్థులు, భక్తులు పోటెత్తారు. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు వివిధ రాష్ట్రాల నుంచి 20 వేల మందికిపైగా తరలివచ్చి ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు హరిశేశర్మ, ఉమాశంకర్ పూజలు నిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. ఆలయ చరిత్ర, విశిష్టతను టూరిజం గైడ్స్ వివరించారు. అనంతరం సరస్సులో బోటింగ్ చేశారు.

రాజుపేట హైస్కూల్‌లో నో బ్యాగ్‌డే

మంగపేట, జనవరి 27 : మండలంలోని రాజుపేట హైస్కూల్‌లో శనివారం నో బ్యాగ్‌డేలో భాగంగా హెచ్ఎం రావుల భాస్కర్‌రావు ఆధ్వర్యంలో ఆహార కల్తీపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రెస్టారెంట్లు, హోటల్స్, వీధుల్లో లభించే ఆహార పదార్థాలను ప్లాస్టిక్ కవర్లలో తెచ్చుకొని తినడం వల్ల చిన్న వయసులోనే బీపీ, షుగర్, కండరాల బలహీనత, కిడ్నీ సంబంధిత వ్యాధులు వస్తాయన్నారు. ఆహారం రుచిగా ఉండేందుకు వాడే కొన్ని పదార్థాలను ఇతర దేశాలు నిషేధించినా మన దేశంలో ఇంకా కొనసాగుతున్నట్లు తెలిపారు. అనంతరం సైన్స్ క్విజ్ నిర్వహించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు జమున, రాజ్యలక్ష్మి, పద్మ, లావణ్య, సుజాత, ప్రమీల, బానోత్ బాలాజీ, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల పంపిణీ

ములుగురూరల్, జనవరి27 : జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో శనివారం మండల స్థాయి చెకుముఖి పోటీలు నిర్వహించారు. ఈ పోటీల్లో రాయినిగూడెం ఆశ్రమ పాఠశాల విద్యార్థులు జబ్బు సర్వజిత్, బీరబోయిన గణేశ్, వజ్జ అరుణ్‌కుమార్ మొదటి, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచారు. ఎంఈవో శ్రీనివాసులు హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేశ్వర్‌రావు, గైడ్ టీచర్లు ప్రతాప్‌సింగ్, దేవేందర్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నేడు ఎంపిక శిబిరం

ములుగురూరల్, జనవరి 27 : జిల్లా కేంద్రంలోని డీఎల్ఆర్ ఫంక్షన్ హాల్‌లో నేడు ఉచిత కృత్రిమ పాదాల ఎంపిక శిబిరం నిర్వహించనున్నట్లు డీడబ్ల్యూవో ప్రేమలత శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రమాదవశాత్తు, ఇతర కారణాల వల్ల కాళ్లు కోల్పోయిన వారికి చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వివరాలకు 99638 91104, 98489 86436 నంబర్లను సంప్రదించాలని సూచించారు.

మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి

గణపురం, జనవరి 27 : మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై మచ్చ సాంబమూర్తి అన్నారు. శనివారం చెల్పూర్ మేజర్ గ్రామ పంచాయతీలోని ఎంజీఎం హైస్కూల్ ఆధ్వర్యంలో అవగాహన ర్యాలీ నిర్వహించగా ఎస్సై పాల్గొని మాట్లాడారు. యువత మంచి మార్గాన్ని ఎంచుకోవాలని, తల్లిదండ్రులకు మంచిపేరు తీసుకురావాలన్నారు. విద్యార్థులు చదువులో రాణించాలని, సెల్ ఫోన్లకు దూరంగా ఉండాలని ఎస్సై సూచించారు. కార్యక్ర